## అధ్యాయము 13

# కుష్ఠురోగము యొక్క అపవిత్రత

తల్లిని అపవిత్రపరిచే ప్రసవ సమయము నుండి (అధ్యా. 12), ప్రజలను మరియు వస్తువులను అపవిత్రపరచు వాటివైపు దేవుని యొక్క దృష్టి మరలింది: "కుష్ఠురోగము." లేవీయకాండము 13 మరియు 14 "కుష్ఠురోగము" ద్వారా కలుగు అపవిత్రతకు సంబంధించినవి. 15వ అధ్యాయము అపవిత్రతను గూర్చి చర్చించుటను కొనసాగిస్తూ, శారీరక ఉత్సర్గం ద్వారా ఒక స్త్రీ లేదా పురుషునికి కలుగు అపవిత్రతను గూర్చి ఏం చెయ్యాలి అను దానిని గూర్చి వివరిస్తుంది.

లేవీయకాండము 13 ప్రజలలోని కుష్ఠురోగము యొక్క సంక్రమణ గూర్చి వివరిస్తుంది, మరియు ఇది దుస్తులను ప్రభావితం చేసే "కుష్ఠురోగము యొక్క పొడను" గూర్చి వివరిస్తుంది. లేవీయకాండము 14 కుష్ఠురోగము నుండి స్వస్థత పొందిన వ్యక్తి ఎలా పరిశుభ్రపరచబడాలి మరియు ఇశ్రాయేలీయుల సమాజములో తన పూర్వ జీవితమును ఎలా నిలబెట్టుకోవాలి అను దానిని గూర్చి తెలియజేస్తుంది. ఆ అధ్యాయము ఒక ఇంట్లో ఒకవేళ "కుష్ఠురోగము యొక్క పొడ" ఉన్నట్లయితే ఏమి చెయ్యాలో వివరిస్తుంది.

ఈ ఆధ్యాయాలలో విషయాలను పరిశీలించక ముందు, కుష్ఠురోగము అంటే ఏమిటి మరియు దేవుని ప్రజలను ఏవిధముగా ప్రభావితం చేస్తుంది అనుదానిని గూర్చి పాఠకులు తెలుసుకోవాలి.

### "కుష్ఠు" అను పదము

13 మరియు 14 అధ్యాయాలలో తెలియజేసిన "కుష్ఠురోగము" అనగానేమి? "కుష్ఠురోగము" అను ఆంగ్ల పదము ఈ క్రింది విధముగా వివరించబడిన వ్యాధిని సూచిస్తుంది:

> . . . పురాతన కాలంలో భయపడే ఒక నిర్దిష్ట సూక్ష్మక్రిమి యొక్క సంక్రమణ మరియు క్రీ.శ. 1960 వరకు ఇది ఒక పరిష్కారము లేని మరియు బాగాగుటకు అవకాశము లేనిది. బాదితులకు ఉన్న ఆ మానసిక ఒత్తిడి తగ్గించడానికి, G. A. Hansen దీనికి కారకమైన సూక్ష్మజీవిని కనిపెట్టిన తరువాత ఈ పరిస్థితిని "హాన్సెన్ వ్యాధి"గా మార్చారు [1871-1873 లో].[1]

Gordon J. Wenham చెప్పిన ప్రకారము,

> నిజమైన కుష్ఠము (హాన్సెన్ వ్యాధి) చర్మము పైన ప్రభావం చూపే భీకరమైన వ్యాధి,

మరియు శరీరము యొక్క ఇతర భాగాలకు తిమురి కలిగించి, నొప్పికి స్పందించనివ్వకుండా చేసి, ఎముకలకు వైకల్యం కలిగించి, చివరకు బాదితుడు మరణించేలా చేస్తుంది. ఇది తూర్పు మరియు ఆఫ్రికా ప్రాంతాలలో ఇప్పటికీ విస్తృతంగా ఉంది. ఇది అంటువ్యాధి మరియు ఇప్పటి వరకు కూడా నయంకాని రోగము.[2]

భారతదేశము, చైనా, ఐగుప్తులో సహా ప్రపంచములో అనేక ఇతర ప్రాంతాలలో పురాతన కాలం నుండి ఈ వ్యాధి ఉన్కిలో ఉంది. కాబట్టి వారి చరిత్ర ప్రారంభం పాలస్తీనాలో నుండి ఇశ్రాయేలీయుల మధ్య ఈ కుష్ఠురోగము ఉందని భావించవచ్చు.[3]

బైబిలులో అనేక సందర్భాలలో కుష్ఠురోగము ఉన్న ప్రజలను ప్రస్తావించడం జరిగింది. తాను దేవుని కొరకు మాట్లాడుతున్నాడు అని నిరూపించుటకు ఉపయోగించే ఒక సంకేతముగా, మోషే యొక్క చెయ్యి కుష్ఠము కలిగినది, మరియు శుద్ధి చేయబడెను (నిర్గమ. 4:6, 7). మోషే మీద ఔన్నత్యమునకు ప్రయత్నించినప్పుడు మిర్యాము కుష్ఠురోగముచే మొత్తబడినది (సంఖ్యా. 12:10-15). సిరియనుల సైన్యాదిపతియైన కుష్ఠురోగి అయిన నామాను, ఎలీషా ద్వారా ఇవ్వబడిన సూచనలకు విధేయత చూపుట ద్వారా స్వస్థత పొందెను (2 రాజులు 5:1-14). తన అవిధేయత మరియు ఎలీషాతో అబద్ధము చెప్పుటవలన గేహజీ కుష్ఠముతో మొత్తబడెను (2 రాజులు 5:27). సమరియలోని నలుగురు కుష్ఠురోగులు సిరియనులు పారిపోవుటను గమనించి ఆ వార్తను ఇశ్రాయేలీయుల యొద్దకు తీసుకొనిపోయిరి (2 రాజులు 7:3-15). రాజైన ఉజ్జియా యాజకుల యొక్క ఆధిక్యతను స్వాధీనపరచుకొనుటకు ప్రయత్నించినప్పుడు అతడు కుష్ఠురోగముతో శిక్షించబడెను (2 రాజులు 15:5; 2 దిన. 26:16-21). ఒక సందర్భములో యేసు పదిమంది కుష్ఠురోగులను స్వస్థపరచాడు, వారిలో ఒకడు సమరయుడు (లూకా 17:12-19).

లేవీయకాండము 13 మరియు 14లో అనువదించబడిన "కుష్ఠము"నకు హెబ్రీ పదము צָרַעַת (*శరఅత*). సెప్టుజెంట్ (LXX)[4] ను అనుసరిస్తూ ఈ పదము λέπρα (*లెప్రా*)గా అనువదించబడింది, ఆంగ్ల అనువాదములు సంప్రదాయకముగా దీనిని "కుష్ఠురోగము"గా అనువదించిరి.[5] అయితే, లేవీయకాండము 13 మరియు 14లో, ప్రతిసారీ ఈ పదము "కుష్ఠురోగము" లేదా "హాన్సెన్ వ్యాధి"ని సూచించదు అని స్పష్టంగా తెలుస్తుంది. ఇది ప్రత్యేకముగా గమనించదగిన విషయం ఎందుకంటే ఈ పదాన్ని వస్త్రాలకు మరియు గృహాలకు కూడా వర్తిస్తుంది (13:47; 14:34). నేడు "కుష్ఠురోగము"గా పిలువబడుతున్న ఇది వస్తువులకు సోకదు.

William H. Geren ఈ పదాన్ని ఈ విధముగా నిర్వచించాడు: "కుష్ఠురోగం అనునది చర్మం మీద తెల్లటి బొబ్బలు, విస్ఫోటక దెబ్బలు, లేదా ఒక వ్యాధిగ్రస్తమైన వాటికి నిరవధిక మరియు సాధారణ పదం. ఇది వాపు, బొబ్బ లేదా మచ్చ ద్వారా గుర్తించబడుతుంది."[6] అందువలన, లేవీయకాండం 13 మరియు 14లోని "కుష్ఠురోగం" అనునది అనేక వ్యత్యాసమైన చర్మ వ్యాధులను సూచిస్తుంది.[7] ఇది వస్త్రాలకు లేదా గృహాలకు వర్తింపబడినప్పుడు, ఈ చర్మ వ్యాధుల్లో ఒకదానిని పోలి ఉండే ఒక స్థితిని ఇది స్పష్టంగా సూచిస్తుంది.

పాతనిబంధనలో "కుష్ఠురోగం" అనే పద వాడకం నేడు "క్యాన్సర్" అనే పద

వాడకంతో పోల్చవచ్చు. "క్యాన్సర్" అను పదము కొన్ని సాధారణంగా ఉండే, కొన్ని ఇతర వాటి కన్నా తీవ్రంగా ఉండే విస్తారమైన వ్యాధులను కలుపుకొని యుంటుంది. అదేవిధంగా, "కుష్ఠురోగం" అనునది అదే లక్షణాలను కలిగిన, ఇతరమైనవి అసహ్యించుకుండగా మరికొన్ని ప్రాణాంతకమైన జబ్బులుగా ఉన్న అనేక చర్మ వ్యాధులను కలిగియుంది.

"కుష్ఠరోగము" అనే పదము చాలామంది వ్యక్తులకు తెలిసిన కుష్ఠురోగమును సూచించనప్పటికీ, లేవీయకాండము 13లో చెప్పబడిన వ్యాధులలో క్లినికల్ లెప్రసీ కూడా చేర్చబడినది. R. K. Harrison 13వ అధ్యాయములో వివరించబడిన లక్షణాలతో హాన్సెన్ వ్యాధి యొక్క లక్షణాలను పోల్చి మరియు ముగించెను,

> లేవీ. 13లో చెప్పబడిన ప్రాణాంతకమైన *ṣaraʻat*కు మరియు వైద్య అభ్యాసకులు . . . మరియు ఇతర కొంతమంది బైబిలు వ్యాఖ్యాతలు అంగీకరించిన క్లినికల్ లెప్రసీ యొక్క కొన్ని రూపాల మధ్యనున్న మరింత సంబంధాన్ని పోలిక . . . సూచిస్తున్నది. కుష్ఠురోగము యొక్క కొన్ని లక్షణాలను లేఖనాలు పేర్కొనలేదు అనునది వాస్తవము . . .[8]

అందువలన, లేవీయకాండం 13లో చెప్పబడిన "కుష్ఠురోగం" - ఆ పరిస్థితి ఆ పదంలో బహుశా చేర్చబడినప్పటికి, హాన్సెన్ వ్యాధికి పరిమితం చేయకూడదు.[9]

క్రింద ఇవ్వబడిన వివరణలో, NASBలో లేవీయకాండం 13 మరియు 14లో ఉపయోగించబడినట్లే "కుష్ఠురోగం" అను పదం ఉపయోగించబడినది. ఈ వాక్యభాగంలో సూచించిన ఖచ్చితమైన వ్యాధి లేదా సమస్యతో సంబంధం లేకుండా ఈ అధ్యాయాల్లోని ప్రాథమిక సందేశం అనునది ఒకటే.

## కుష్ఠురోగముతో ఉన్న ప్రజలు (13:1-46)

### సాధారణ సూచనలు (13:1-8)

**1మరియు యెహోవా మోషే అహరోనులకు ఈలాగు సెలవిచ్చెను. 2ఒకని దేహచర్మమందు వాపుగాని పక్కు గాని నిగనిగలాడు మచ్చగాని యుండి వాని దేహచర్మ మందు కుష్ఠుపొడవంటిది కనబడిన యెడల యాజకుడైన అహరోను నొద్దకైనను యాజకులైన అతని కుమారులలో ఒకనియొద్దకైనను వాని తీసికొని రావలెను. 3ఆ యాజకుడు వాని దేహచర్మమందున్న ఆ పొడను చూడగా ఆ పొడ యందలి వెండ్రుకలు తెల్లబారినయెడలను, ఆ పొడ అతని దేహచర్మము కంటె పల్లముగా కనబడినయెడలను అది కుష్ఠు పొడ. యాజకుడు వాని చూచి అపవిత్రుడని నిర్ణయింపవలెను. 4నిగనిగలాడు మచ్చ చర్మముల కంటె పల్లముకాక వాని దేహచర్మమందు తెల్లగా కనబడినయెడలను, దాని వెండ్రుకలు తెల్లబారకున్న యెడలను ఆ యాజకుడు ఏడు దినములు ఆ పొడగలవానిని కడగా ఉంచవలెను. 5ఏడవ నాడు యాజకుడు వానిని చూడవలెను. ఆ పొడ చర్మమందు వ్యాపింపక అట్లే ఉండినయెడల, యాజకుడు మరి యేడు దినములు**

**వాని కడగా ఉంచవలెను. [6]ఏడవనాడు యాజకుడు రెండవసారి వాని చూడవలెను. అప్పుడు ఆ పొడ చర్మమందు వ్యాపింపక అదే తీరున ఉండినయెడల యాజకుడు వానిని పవిత్రుడని నిర్ణయింపవలెను; అది పక్కే, వాడు తన బట్టలు ఉదుకుకొని పవిత్రుడగును. [7]అయితే వాడు తన శుద్ధివిషయము యాజకునికి కనబడిన తరువాత ఆ పక్కు చర్మమందు విస్తారముగా వ్యాపించిన యెడల వాడు రెండవసారి యాజకునికి కనబడవలెను. [8]అప్పుడు ఆ పక్కు చర్మమందు వ్యాపించినయెడల యాజకుడు వాడు అపవిత్రుడని నిర్ణయింపవలెను.**

ఒక ఇశ్రాయేలీయునికి "కుష్ఠురోగం" లాంటిది ఏదైనా ఉన్నట్లైతే, వాడు ఏమి చేయాలి అనే సాధారణమైన వాక్యముతో ఈ అంశమును యెహోవా ప్రారంభించాడు. తరువాత, కొన్ని నిర్దిష్ట సందర్భాలలో ఏమి చేయాలి అనుదానిని గూర్చి ఆయన వివరించాడు.

**వచనము 1.** సందేశము మొదలవుతుండగా, ముందున్న వాటివలె, ఈ నియమం, **యెహోవా** నుండి వచ్చినది అని చెప్పుచున్నది. ఈసారి, దేవుడు **మోషే** మరియు **అహరోనులతో మాట్లాడెను.** ముందు అధ్యాయాలలో ఉన్నట్లు, ఇశ్రాయేలీయులతో ఈ వాక్కులను తెలపమని ఆయన వారికి చెప్పలేదు. ప్రజలు చివరికి అనుభవం ద్వారా ఈ నియమాలను నేర్చుకుంటారు.

**వచనము 2.** కుష్ఠు వ్యాధిని గుర్తించుటకు ముఖ్య వ్యక్తి యాజకుడు, ప్రధాన **యాజకుడు (అహరోను)** అయినా కావచ్చు లేదా ఇతర **యాజకులలో** ఒకరైనా కావచ్చు (అహరోను యొక్క **కుమారులు**). యాజకులుగా ఉంటూ, వారు ఇశ్రాయేలు యొక్క వైద్యులుగా పనిచేసారు. ఈ అధ్యాయంలో ప్రజలకు కుష్ఠు వ్యాధి ఉన్నదో లేదో అని చెప్పే వారి పని యొక్క వాస్తవం అనునది లేవీయకాండము 10:10లో వారికి అప్పగించిన పనితో సమానముగా ఉన్నది: "మీరు ప్రతిష్ఠింపబడిన దానినుండి లౌకికమైనదానిని, అపవిత్రమైనదానినుండి పవిత్రమైనదానిని వేరుచేయవలెను."

ఈ వాక్యములో యాజకుని ఒక ఆధునిక వైద్యునితో పోల్చగా, తేడాలు ఉన్నాయి: (1) కుష్ఠు వ్యాధితో ఉన్న వ్యక్తిని నయం చేయుటకు రూపొందించిన చికిత్సను యాజకుడు సూచించుటలేదు; అతడు రోగ నిర్ధారణ చేసి ఆ వ్యాధితో ఉన్న వ్యక్తిని వేరుగా ఉంచుట మాత్రమే చేయగలడు. ఆ వ్యాధిని నయం చేయుటకు అతడు ఏమి చేయలేడు.[10] (2) రోగమును నిర్ధారించుటకు యాజకుడు కలిగియున్న ఒకేఒక్క పద్ధతి ఏమనగా అతని యొక్క కనుదృష్టి. ఒకవ్యక్తి కలిగియున్నది కుష్ఠువ్యాధా లేదా కాదా అని తెలుసుకొనుటకు, ఆ వ్యక్తి యొక్క శరీరంపై ఉన్న లక్షణాలను చూసి మరియు అతడు చూసిన దానిని దేవుడు చెప్పిన లక్షణాలతో పోల్చుట మాత్రమే అతడు చేయగలిగేది.

ఈ విభాగం యొక్క చర్చనీయాంశమును ఇది ప్రకటిస్తుంది: ఒకని **దేహచర్మమందు**[11] కుష్ఠువ్యాధి కలిగించే లేదా **కుష్ఠుపొడవంటిది**[12] అసాధారణమైనది - అనగా **వాపుగాని పక్కు గాని నిగనిగలాడు మచ్చగాని** ఉన్న ఒకనిని గూర్చి ఇది చెప్పుచున్నది. అలాంటి లక్షణము సంభవించినప్పుడు, అది వైద్యుని దగ్గరకు వెళ్ళే సమయం, అనగా, పరీక్ష కొరకై ప్రధాన యాజకుని లేదా ఇతర యాజకుల దగ్గరకు వెళ్ళే సమయం. కుష్ఠురోగం ఉందని అనుమానించబడే వ్యక్తి యాజకుని యొద్దకు **తీసుకు**

**రాబడవలెను** అని లేఖనం చెప్పుట అనునది ప్రాముఖ్యమైనది కావచ్చు; యాజకుని ముందు "తననుతాను ఉంచుకొనవలెను" అని లేఖనభాగం చెప్పుటలేదు. ఆ వ్యక్తి కోరుకున్నా లేక లేకపోయినా అతడు యాజకుని యెదుట కనుపరచుకోవలెను అనునది బహుశా ఊహించవచ్చు. యాజకుడు వ్యాధిని గుర్తించి కుష్ఠువ్యాధి ఉన్నదో లేదో అని నిర్ణయిస్తాడు. స్పష్టంగా, ఏ విధమైన చర్మ సమస్యను కలిగి ఉన్న ఒక వ్యక్తి ప్రారంభంలో "కుష్ఠు వ్యాధి యొక్క సంక్రమణ" కలిగి ఉందని భావించబడును. కుష్ఠువ్యాధి సంక్రమించుటకు గల అవకాశం ఉన్న వ్యక్తి పవిత్రంగా ప్రకటింపబడేంత వరకు అతడు అపవిత్రునిగా పరిగణించబడతాడు.

యాజకులు దేని కొరకు చూడాలో మరియు వారు చూచిన దానికి ఏమి చేయాలో అనుదానిని గూర్చి దేవుడు వారికి సూచనలను ఇచ్చెను. ఆయన అనేక వివరాలను, అలాగే దృష్టాంతాలను ఇచ్చెను.

**వచనము 3.** మొదటి అవకాశమేమనగా ఆ వ్యాధి శోకిన **చర్మము** పై ఉన్న **వెంట్రుకలు తెల్లబారిపోవును** మరియు చర్మము క్రింది నున్న మాంసాన్ని ప్రభావితం చేస్తూ, ఆ వ్యాధి **చర్మము** కన్నా లోతుగా వెళుతుంది. ఆ వ్యాధి వచ్చిన స్థలము ఈ లక్షణాలను కలిగియుంటే, ఆ వ్యక్తికి **కుష్ఠువ్యాధి** ఉన్నాడని మరియు **అపవిత్రుడని** రోగ నిర్ధారణ అవుతుంది.

**వచనములు 4-6.** రెండవ అవకాశమేమనగా ఆ వ్యాధి వచ్చునా స్థలములో **మచ్చ తెల్లగా** ఉంటుంది మరియు **దానిపై ఉన్న వెంట్రుకలు తెల్లబారవు** మరియు **చర్మము** యొక్క లోపల భాగం మాత్రమే వ్యాధి కలిగియుంటుంది. ఈ సందర్భమైతే, ఆ వ్యక్తి వెంటనే పవిత్రునిగా ప్రకటింపబడలేడు; బదులుగా, అతనిని **ఏడు దినములు** కడగా ఉంచవలెను[13] (13:4). ఆ సమయము ముగిసినప్పుడు, **యాజకుడు** (వైద్యునిగా సేవచేయుచున్న) అతనిని మరలా పరీక్షింపవలెను. యాజకుని యొక్క **కంటిలో**, ఆ పొడ **వ్యాపింపక** అట్లే ఉండిన యెడల, బాధించబడిన వ్యక్తిని **మరి యేడు దినములు కడగా ఉంచవలెను** (13:5). ఆ సమయము ముగిసినప్పుడు, ఆ చర్మ సమస్య తగ్గుతుందో లేదో మరియొకసారి అతడు పరీక్షింపబడవలెను. **అప్పుడు ఆ పొడ వ్యాపింపక అదే తీరున ఉండినయెడల యాజకుడు వానిని పవిత్రుడని నిర్ణయింపవలెను.** అప్పుడు వాడు **తన బట్టలు ఉదుకుకొని పవిత్రుడగును** (13:6).

**వచనములు 7, 8.** ఆ రోగి పవిత్రునిగా ప్రకటింపబడి మరియు శుద్ధీకరణకు కావాల్సినవన్నీ చేసిన తరువాత, **పక్కు** పునరావృతం కావచ్చు. అలా జరిగితే, అతడు **మరలా యాజకునికి కనబడవలెను.** ఆ వ్యాధి శోకిన ప్రదేశములో **(పక్కు) వ్యాపించిన యెడల యాజకుడు** వానిని **అపవిత్రునిగా** ప్రకటింపవలెను. అతని పరిస్థితి **కుష్ఠువ్యాధి**గా పరిగణించబడుతుంది.

## సందర్భము 1: చర్మములో వాపు (13:9-17)

**9కుష్ఠుపొడ యొకనికి కలిగినయెడల యాజకుని యొద్దకు వానిని తీసికొనిరావలెను. 10యాజకుడు వాని చూడగా తెల్లని వాపు చర్మమందు కనబడినయెడలను, అది వెంట్రుకలను తెల్లబారినయెడలను, వాపులో పచ్చి మాంసము**

**కనబడినయెడలను, [11]అది వాని దేహచర్మమందు పాతదైన కుష్ఠము గనుక యాజకుడు వాడు అపవిత్రుడని నిర్ణయింపవలెను, వానిని కడగా ఉంచకూడదు; వాడు అపవిత్రుడు. [12]కుష్ఠము చర్మమందు విస్తారముగా పుట్టినప్పుడు యాజకుడు చూచినంతవరకు ఆ పొడగలవాని తల మొదలుకొని పాదములవరకు కుష్ఠము వాని చర్మమంతయు వ్యాపించి యుండినయెడల [13]యాజకుడు వానిని చూడవలెను; ఆ కుష్ఠము వాని దేహమంతట వ్యాపించినయెడల ఆ పొడగల వాడు పవిత్రుడని నిర్ణయింపవలెను. వాని ఒళ్లంతయు తెల్లబారెను; వాడు పవిత్రుడు. [14]అయితే వాని యొంట పచ్చిమాంసము కనబడు దినమున వాడు అపవిత్రుడు. [15]యాజకుడు ఆ పచ్చిమాంసమును చూచి వాడు అపవిత్రుడని నిర్ణయింపవలెను. ఆ పచ్చిమాంసము అపవిత్రమే; అది కుష్ఠము. [16]అయితే ఆ పచ్చిమాంసము ఆరి తెల్లబారిన యెడల వాడు యాజకునియొద్దకు రావలెను; [17]యాజకుడు వాని చూడగా ఆ పొడ తెల్లబారినయెడల యాజకుడు ఆ పొడ పవిత్రమని నిర్ణయింపవలెను; వాడు పవిత్రుడు.**

అధ్యాయ ప్రారంభములో ఇవ్వబడిన సాధారణ సూచనలు కొంత విభిన్నంగా ఉన్న ఇతర ఆరు విషయాలకు సంబంధించిన నిబంధనలను అనుకరిస్తాయి. ప్రత్యేకమైన సందర్భాలలో ఈ సాధారణ నియమాలు ఎలా ఉపయోగించాలో వివరించబడ్డాయి.

**వచనము 9.** ఈ పేరా **కుష్ఠువ్యాధి యొక్క సంక్రమణకు** సంబంధించిన ప్రాధముక నిబంధనలు పునరావృతం చేయడం ద్వారా ప్రారంభమౌతుంది. అసాధారణమైన చర్మము గల వ్యక్తిని **యాజకుని యొద్దకు తీసుకురావలెను** (13:2 చూడండి).

**వచనములు 10, 11. చర్మములో కనబడు తెల్లని వాపు** అను సమస్యను గూర్చి ఈ వాక్యభాగములో ప్రత్యేకముగా చర్చించబడినది. యాజకుడు ఇతర రెండు లక్షణములను గమనించవలసి ఉంది: తెల్లని వాపు కనబడిన చర్మమందున్న **వెంద్రుకలు కూడా తెల్లబారాయా** లేదా మరియు **వాపులో** పచ్చి మాంసము కనబడుతుందా లేదా. ఒకవేళ ఈ రెండు లక్షణాలు కనబడినట్లయితే, అప్పుడు ఆ వాపు ఆ వ్యక్తికి **దీర్ఘకాలిక**[14] **కుష్ఠువ్యాధి** కలిగి ఉన్నాడని సూచిస్తుంది, మరియు ఆ వ్యక్తి **అపవిత్రుడని** నిర్ణయించబడును. వ్యాధిని గూర్చి ఏవిధమైన సందేహము లేదు గనుక వాడు ఏడు రోజులు కడగా ఉండవలసిన అవసరం లేదు.

**వచనములు 12, 13.** తదుపరి ఈ రెండవ అవాకాశమును భావిస్తారని తెలుస్తుంది. అనుమానిత **కుష్ఠువ్యాధి** యొక్క పొడ ఒక వ్యక్తిలో (బహుశా "ఒక తెల్లని వాపు" ఉన్న ఒక వ్యక్తి) ఉన్నట్లు కనుగొంటే అది తన శరీరము అంతటికీ వ్యాపించే వరకు పరిగానలోనికి తిసుకొనవలెను, **వాని తల మొదలుకొని పాదము వరకు**, అతని ఒల్లంతయు తెల్లబారే వరకు, తరువాత అతడు **పవిత్రుడని** నిర్ణయింపవలెను. బాదిత వ్యక్తి ఖచ్చితంగా చర్మ వ్యాది కలిగియున్నాడు, కానీ ఈ వ్యాధి సోకిన వ్యక్తి "అపవిత్రుడని" పిలవటానికి ఈ వ్యాధి అంత తీవ్రమైన కారకము కాదు. Clyde M. Woods మరియు Justin M. Rogers ఈ సందర్భములో ఈ వ్యాధి "బొల్లి లేదా సోరియాసిస్" అని తెలిపారు.[15] ఇటువంటి సమస్యలు "కుష్ఠువ్యాధి" అని నిర్ధారించబడునంత కఠినమైనవికావు.

**వచనములు 14-17.** ఇతర సాధ్యతలను తరువాత విచారించవలెను. ఒకవేళ

ముందుగా పవిత్రుడని నిర్ణయించిన వ్యక్తి యొక్క శరీరమందు **పచ్చి మాంసము** కనిపించిన యెడల, ఆ నిర్ణయం తారుమారు అవుతుంది. అతడు మరలా **అపవిత్రుడు** (13:14, 15). అయితే, ఆ **పచ్చి మాంసము తెల్లబారిన** యెడల, మరొక విపర్యము జరుగుతుంది; అప్పుడు అతడు మరలా **పవిత్రుడు** అని నిర్ణయించబడతాడు (13:16, 17).

## సందర్భము 2: చర్మముపై పుట్టిన పుండు (13:18-23)

**[18]ఒకని దేహచర్మమందు పుండు పుట్టి మానిన తరువాత [19]ఆ పుండుండినచోటను తెల్లని వాపైనను తెలుపుతో కూడిన యెరుపురంగుగల పొడగాని నిగనిగలాడు తెల్లని పొడగాని పుట్టినయెడల, యాజకునికి దాని కనుపరచవలెను. [20]యాజకుడు దాని చూచినప్పుడు అతని చూపునకు అది చర్మముకంటె పల్లముగా కనబడినయెడలను, దాని వెండ్రుకలు తెల్లబారి యుండినయెడలను, యాజకుడు వాడు అపవిత్రుడని నిర్ణయింపవలెను; అది ఆ పుంటివలన పుట్టిన కుష్ఠుపొడ. [21]యాజకుడు దాని చూచినప్పుడు దానిలో తెల్లని వెండ్రుకలు లేకపోయినయెడలను, అది చర్మము కంటె పల్లముకాక కొంచెము నయముగా కనబడినయెడలను, యాజకుడు ఏడు దినములు వానిని ప్రత్యేకముగా ఉంచవలెను. [22]అది చర్మమందు విస్తారముగా వ్యాపించిన యెడల యాజకుడు వాడు అపవిత్రుడని నిర్ణయింపవలెను; అది కుష్ఠుపొడ. [23]నిగనిగలాడు పొడ వ్యాపింపక అట్లే ఉండినయెడల అది దద్దురు; యాజకుడు వాడు పవిత్రుడని నిర్ణయింపవలెను.**

ఈ అధ్యాయములో రెండవ సందర్భాముగా పుండు వలన చర్మముపై వచ్చిన మచ్చను గూర్చి చర్చించబడినది.

**వచనములు 18-20.** ఈ వచనాలలో వివరించబడిన **చర్మముపై ఉన్న పుండు** అనునది అప్పటికే **మానిపోయినది** (13:18). అయితే, దాని **చోటులో తెల్లని వాపైనను తెలుపుతో కూడిన యెరుపురంగుగల పొడగాని నిగనిగలాడు తెల్లని పొడగాని** పుడుతుంది. "వాపు" లేదా "పొడను" **యాజకునికి కనుపరచవలెను** (13:19). మునుపటి సందర్భాలలోలాగానే, అవి కుష్ఠురోగమునకు సంబంధించిన లక్షణాలో కాదో అని అతడు నిర్ణయిస్తాడు. ఆ మచ్చ **చర్మము** యొక్క ఉపరితలం కన్నా పల్లముగా వెళ్లి, దాని **వెండ్రుకలు తెల్లబారియుండినయెడల**, అప్పుడు **యాజకుడు** అది **కుష్ఠువ్యాధి** అని గుర్తించి మరియు ఆ వ్యాధి కలిగిన వ్యక్తి అపవిత్రుడని **నిర్ణయింపవలెను** (13:20).

**వచనము 21.** చర్మపు మచ్చలో పెరుగుతున్న **వెండ్రుకలు తెల్లగా** లేకపోయినయెడల ప్రక్రియ అనునది వ్యత్యాసముగా ఉంటుంది, **చర్మము** యొక్క ఉపరితలంపై మచ్చ మాత్రమే ఉంటుంది, మరియు రంగు అనునది **నయమైపోతుంది** (అనగా, మచ్చ యొక్క రంగు అనునది అది వాస్తవంగా ఉన్నంత ప్రకాశవంతమైనది కాదు). అప్పుడు యాజకుడు ఆ వ్యక్తిని **ఏడు దినములు ప్రత్యేకముగా** ఉంచవలెను.

**వచనములు 22, 23.** ఏడు రోజుల తరువాత, యాజకుడు మరలా ఆ వ్యక్తిని పరిశీలించాలి. ఆ పొడ ఉండిన చోటు వ్యాపించిన యెడల, ఆ వ్యక్తి **అపవిత్రుడు** అని

నిర్ణయింపవలెను. అతని వ్యాది ఒక అంటువ్యాది అని సూచన - "కుష్ఠరోగము" అని పిలువబడే ఎదో ఒకటి. అయితే, ఆ ఏడు రోజులలో ఆ **పొడ** ఉండిన చోటు చర్మమందు వ్యాపించకపోయినట్లయితే, ఆ వ్యక్తి **పవిత్రుడు** అని నిర్ణయింపవలెను; ఆ పొడ కూడా, అంటురోగముగా గుర్తించబడకుండా, **పుండు** నుండి వచ్చిన **మచ్చగా** సూచించబడుతుంది.

## సందర్భం 3: చర్మము పైన వాత (13:24-28)

**24దద్దురు కలిగిన దేహచర్మమందు ఆ వాత యెఱ్ఱగానే గాని తెల్లగానేగాని నిగనిగలాడు తెల్లని మచ్చగానేగాని యుండినయెడల యాజకుడు దాని చూడవలెను.**
**25నిగ నిగలాడు ఆ మచ్చలోని వెండ్రుకలు తెల్లబారినయెడలను, అది చర్మముకంటె పల్లముగా కనబడినయెడలను, అది ఆ వాతవలన పుట్టిన కుష్ఠుపొడ; యాజకుడు వాడు అపవిత్రుడని నిర్ణయింపవలెను; అది కుష్ఠము. 26యాజకుడు దాని చూచునప్పుడు అది నిగనిగలాడు మచ్చలో తెల్లని వెండ్రు కలు లేకయేగాని చర్మముకంటె పల్లముగా నుండకయే గాని కొంత నయముగా కనబడినయెడల, యాజకుడు ఏడు దినములు వానిని కడగా ఉంచవలెను. 27ఏడవనాడు యాజ కుడు వాని చూచినప్పుడు అది చర్మమందు విస్తారముగా వ్యాపించినయెడల వాడు అపవిత్రుడని నిర్ణయింపవలెను; అది కుష్ఠమే. 28అయితే నిగనిగలాడు మచ్చ చర్మమందు వ్యాపింపక ఆ చోటనేయుండి కొంచెము నయముగా కనబడినయెడల అది వాతపు వాపే; వాడు పవిత్రుడని యాజకుడు నిర్ణయింపవలెను; అది వాతపు మంటయే.**

దేవుడు వివరించిన మూడవ ప్రత్యేకమైన ఉదాహరణ ఏమనగా వాత వలన కలిగిన చర్మ సమస్య.

**వచనములు 24-28.** మునుపు ఇచ్చినట్లుగా, **వాతవలన చర్మము** మీద కలిగిన గాయమును గూర్చిన హెచ్చరికలు. (1) చర్మవ్యాధికి తెలిసిన ఒక కారణం ఉంది. మునుపటి సందర్భంలో, కారణము దద్దురు; ఈ సందర్భంలో, "వాత." (2) కారణము చర్మములోని భాగమును ప్రతికూలంగా ప్రభావితం చేసింది. ఈ సమస్యాత్మకమైన భాగము **యెఱ్ఱమచ్చ గాని తెల్లగానేగాని నిగనిగలాడు తెల్లని మచ్చగానేగాని** అని చూపించబడింది (13:24). (3) ఆ మచ్చ **యాజకునికి** చూపించాలి అతడు దానిని చూచి అది కుష్ఠువ్యాధి అవునా కాదా అని రెండు లక్షణములను చూచి చెప్పేవారు. ఈ సందర్భంలో ఇవ్వబడిన కారణములు మునుపు సందర్భములో ఇవ్వబడిన కారణములు ఒకటే: **మచ్చలోని వెండ్రుకలు తెల్లబారుతాయి**, . . . **చర్మము** యొక్క ఉపరితలముపై మాత్రమే కాకుండ, చర్మము క్రింద కూడా కనిపిస్తుంది (13:25).

పరీక్ష ఫలితములు అదే విధముగా ఉన్నాయి. (1) చర్మము ఈ రెండు లక్షణములను కనుపరిస్తే, ఆ వ్యాధి **కుష్ఠువ్యాధిగా** ప్రకటించబడుతుంది మరియు వ్యాధిగ్రస్తుడు **అపవిత్రుడుగా** ప్రకటించబడాలి (13:25). (2) **నిగనిగలాడు మచ్చలో తెల్లని వెండ్రుకలు లేకయేగాని చర్మము** మాత్రమే లోతుగా కనిపిస్తే, వాత కలిగిన వ్యక్తి **ఏడు దినములు** వేరుగా ఉండాలి (13:26). (3) ఏడు దినములు తరువాత, యాజకుడు

ఆ వాతను మరల పరీక్షించాలి. అది ప్రాకినట్లైతే, అప్పుడు అది **కుష్ఠువ్యాధిగా** పరిగణించబడాలి (13:27); అది **నిగనిగలాడు మచ్చ చర్మమందు వ్యాపింపక నయముగా** కనబడినయెడల వాడు **పవిత్రుడని** నిర్ణయింపవలెను (13:28).

## సందర్భం 4: తలయందు లేదా గడ్డముయందు పొడ (13:29-37)

**[29]పురుషునికైనను స్త్రీకైనను తలయందేమి గడ్డమందేమి పొడ పుట్టినయెడల, యాజకుడు ఆ పొడను చూడగా [30]అది చర్మముకంటే పల్లముగాను సన్నమైన పసుపు పచ్చ వెండ్రుకలు కలదిగాను కనబడిన యెడల, వాడు అపవిత్రు డని యాజకుడు నిర్ణయింపవలెను; అది బొబ్బ, తలమీద నేమి గడ్డముమీద నేమి పుట్టిన కుష్ఠము. [31]యాజకుడు ఆ బొబ్బయిన పొడను చూచి నప్పుడు అది చర్మముకంటె పల్లము కానియెడలను, దానిలో నల్లవెండ్రుకలు లేని యెడలను, యాజకుడు ఆ బొబ్బయిన పొడగలవానిని ఏడు దినములు ప్రత్యేకముగా ఉంచవలెను. [32]ఏడవనాడు యాజకుడు ఆ పొడను చూడవలెను. ఆ బొబ్బ వ్యాపిం పక యుండినయెడలను, దానిలో పసుపు పచ్చవెండ్రు కలు లేనియెడలను, చర్మముకంటె పల్లముకాని యెడలను, [33]వాడు క్షౌరము చేసికొనవలెను గాని ఆ బొబ్బ క్షౌరము చేయకూడదు. యాజకుడు బొబ్బగల వానిని మరి యేడు దినములు ప్రత్యేకముగా ఉంచవలెను. [34]ఏడవనాడు యాజకుడు ఆ బొబ్బను చూడగా అది చర్మమందు బొబ్బ వ్యాపింపక చర్మముకంటె పల్లము కాక యుండినయెడల, యాజకుడు వాడు పవిత్రుడని నిర్ణయింపవలెను. వాడు తన బట్టలు ఉదుకుకొని పవిత్రుడగును. [35]వాడు పవిత్రుడని నిర్ణయించిన తరువాత బొబ్బ విస్తారముగా వ్యాపించిన యెడల యాజకుడు వాని చూడవలెను, [36]అప్పుడు ఆ మాద వ్యాపించియుండినయెడల యాజకుడు పసుపు పచ్చ వెండ్రుకలను వెదకనక్కరలేదు; వాడు అపవిత్రుడు. [37]అయితే నిలిచిన ఆ మాదలో నల్లవెండ్రుకలు పుట్టిన యెడల ఆ మాద బాగుపడెను; వాడు పవిత్రుడు; యాజ కుడు వాడు పవిత్రుడని నిర్ణయింపవలెను.**

మరొక సందర్భంలో “కుష్ఠు” తలపై ఉండి మానవుడి తలను లేదా గడ్డమును ప్రభావితం చేసినట్లుగా వివరించబడింది.

**వచనము 29.** ఈ సందర్భములో ఉన్న రోగము **పురుషుడినైన లేదా స్త్రీనైన** ప్రభావితం చేయవచ్చు (తరువాత ప్రత్యేక సందర్భం వలె).[16] ఇక్కడ చర్చించబడిన **పొడ** దాని కారణం వలన గుర్తించబడలేదు (వాత లేదా దద్దురు), కాని ప్రదేశము వలన గుర్తించబడింది. ఈ పొడ **తలపై** కనబడుతుంది, స్త్రీ లేదా పురుషుని తలను లేదా పురుషుని **గడ్డముపై** ప్రభావితం చూపుతుంది. (భాగములో వివరించబడిన చివరి సందర్భం, 13:40లో ప్రారంభమై, తలను ప్రభావితం చేసే రోగముకు కూడా సంబంధిస్తుంది.)

**వచనము 30.** మరొక సందర్భంలో, ప్రభావితం చేయబడిన ప్రదేశమును **యాజకుడు** పరీక్షించాలి. కుష్ఠువ్యాధి ఉన్నదో లేదో అన్నది క్రింది ఇవ్వబడిన లక్షణముల ద్వార నిర్ణయించబడుతుంది: (1) గాయము **చర్మముకంటే** పల్లముగాను ప్రభావితం చేయబడితే మరియు (2) వెండ్రుకల రంగు. పొడ చర్మముకంటే పల్లముగా ఉంటె

మరియు **సన్నమైన పసుపు పచ్చ వెండ్రుకలు కలదిగాను** ఉంటె, అప్పుడు ఆ రోగము **బొబ్బగా** గుర్తించబడాలి. ఈ లక్షణములు కలిగిన స్త్రీ లేదా పురుషుడు కుష్ఠుగా నిర్ణయించబడాలి. అతడు లేదా ఆమె **తలమీద నేమి గడ్డముమీద నేమి కుష్ఠము పుట్టినట్లుగా** పరిగణించబడాలి.

**వచనములు 31-34.** ఒకవేళ పొడ చర్మము కంటే పల్లముగా లేకపోయినయెడల, **దానిలో నల్లవెండ్రుకలు లేని యెడల, అప్పుడు ఒంటరి మరియు పునఃపరిశీలన ప్రక్రియ మొదలౌతుంది. ఏడు దినములు ప్రత్యేకముగా** ఉంచబడిన తరువాత (13:31), వ్యక్తి పునఃపరిశీలన చేయబడతాడు. **ఆ పొడ వ్యాపింపకయుండినయెడల, దానిలో పసుపు పచ్చవెండ్రుకలు లేనియెడల** మరియు **చర్మము కంటే** పల్లము కానియెడల (13:32), ఆ వ్యక్తి **క్షౌరము చేసికొనవలెను** (పొడ ఉన్న ప్రదేశము మినహాయింపుతో) మరియు **మరి ఏడు దినములు ప్రత్యేకముగా ఉండవలెను** (13:33). ఆ కాలము అయిపోయిన తరువాత, ఆ వ్యక్తి పరిస్థితి దిగజారకుండా ఉంటె, యాజకుడు అతడిని **పవిత్రుడని నిర్ణయించవలెను**; అప్పుడు అతడు **తన బట్టలు ఉదుకుకొని పవిత్రుడగును** (13:34).

**వచనములు 35-37.** ఈ పొడ వ్యాధికి సంబంధించి మరొక రెండు చివరి అవకాశములు: (1) వ్యక్తి శుద్ధీకరించబడిన తరువాత పరిస్థితి మరింత క్షీణించిపోతే, **యాజకుడు అతనిని అపవిత్రుడని** ప్రకటించాలి (13:35, 36). (2) మాద వ్యాపించి కేవలము దానిలో **నల్లవెండ్రుకలు పుట్టిన యెడల**, ఆ వ్యక్తి **బాగుపడును** మరియు **యాజకుడు వాడు పవిత్రుడని నిర్ణయింపవలెను** (13:37).

## సందర్భం 5: నిగనిగలాడు మచ్చలు (13:38, 39)

**38 మరియు పురుషుని దేహపుచర్మమందేమి స్త్రీ దేహపు చర్మమందేమి నిగనిగలాడు మచ్చలు, అనగా నిగనిగలాడు తెల్లనిమచ్చలు పుట్టినయెడల**
**39 యాజకుడు వానిని చూడ వలెను; వారి దేహచర్మమందు నిగనిగలాడు మచ్చలు వాడి యుండినయెడల అది చర్మమందు పుట్టిన యొక పొక్కు; వాడు పవిత్రుడు.**

ఇక్కడ చర్చించబడిన చివరి సందర్భములు కుష్ఠువ్యాధిని లక్షణములను సూచించుటకు చెప్పబడెను కాని సూచించలేకపోయెను. మొదటిది "చర్మము మీద నిగనిగలాడు మచ్చ"లతో రుజువు చేయబడెను.

**వచనములు 38, 39.** కుష్ఠువ్యాధి నిర్ధారణకు అదనముగా, కుష్ఠువ్యాధి లేని సమయము ఎప్పుడో కూడా యాజకుడు నిర్ణయించవలసిన అవసరం ఉంది. ఉదాహరణకు, ఒకరు ఇలా అనుకొనియుండవచ్చు, ఒకరి **దేహపుచర్మమందు నిగనిగలాడు మచ్చలు, పుట్టినయెడల**, కుష్ఠువ్యాధి ఉన్నట్లు; **నిగనిగలాడు తెల్లనిమచ్చలు పుట్టినయెడల** అది **తామరవ్యాధి.** ఈ చర్మవ్యాధి అంటువ్యాధి కాదు కుష్ఠువ్యాధి కూడా కాదు. ఇది ఉన్న వ్యక్తి **పవిత్రుడిగా** నిర్ణయించబడాలి.

## సందర్భం 6: బట్టతలపైన తెగులు (13:40-44)

**[40]తలవెండ్రుకలు రాలినవాడు బట్ట తలవాడు; అయినను వాడు పవిత్రుడు.**
**[41]ముఖముపైపున తల వెండ్రుకలు రాలినవాడు బట్ట నొసటివాడు; వాడు పవిత్రుడు.**
**[42]అయినను బట్ట తలయందేగాని బట్ట నొసటియందేగాని యెఱ్ఱగానుండు తెల్లని పొడ**
**పుట్టిన యెడల, అది వాని బట్ట తలయందైనను బట్ట నొసటి యందైనను పుట్టిన కుష్ఠము.**
**[43]యాజకుడు వానిని చూడవలెను. కుష్ఠము దేహచర్మ మందు కనబడునట్లు ఆ పొడ**
**వాపు చూపునకు వాని బట్ట తలయందైనను వాని బట్ట నొసటియందైనను ఎఱ్ఱగా నుండు**
**తెల్లని పొడయైనయెడల [44]వాడు కుష్ఠరోగి, వాడు అపవిత్రుడు; యాజకుడు వాడు బొత్తిగా**
**అపవిత్రుడని నిర్ణయింపవలెను; వాని కుష్ఠము వాని తలలోనున్నది.**

ఈ అధ్యాయములో చర్చించబడిన చివరి సందర్భం ఏమనగా బట్టతల మరియు బట్టతలపై పొడ.

**వచనములు 40, 41. బట్టతల** గలిగిన **వ్యక్తి** పరిస్థితి ఏమిటి? అతని బట్టతల కుష్ఠువ్యాధి సూచన అని చెప్పడం సులభం ఎందుకనగా యౌవనకాలములో బట్టతల అనేది మానవుడికి సహజమైన స్థితి కాదు గనుక. అయితే, ఆ బట్టతల దానంతటకదే కుష్ఠు కాదని యాజకుడు (సాధారణ ఇశ్రాయేలీయుడితో సహా) హామీ ఇవ్వాలి. బట్టతల వాడు **పవిత్రుడు.**[17]

**వచనము 42.** అయినను, ఒక వ్యక్తి యొక్క **బట్టతల బట్టనొసటి** కుష్ఠు కావచ్చు. బట్ట తలయందేగాని బట్ట నొసటియందేగాని **యెఱ్ఱగానుండు తెల్లని పొడ పుట్టినయెడల**, ఆ పొడ **కుష్ఠువ్యాధి** అని ప్రభువు చెప్పెను.

**వచనములు 43, 44.** ఆ సందర్భంలో, బట్టతల గలవానిని పరీక్షించుట యాజకుడి పని. పొడ పుట్టిన ప్రదేశము శరీరములో ఇతర ప్రదేశములవలె **కుష్ఠుగా కనబడితే** మరియు అది యెఱ్ఱగానుండి తెల్లపొడయైతే, యాజకుడు అతడిని **కుష్ఠువ్యాధిగా** పరిగణించి **అపవిత్రుడని** ప్రకటించాలి.

## కుష్ఠరోగము యొక్క పరిణామాలు (13:45, 46)

**[45]ఆ పొడగల కుష్ఠరోగి వస్త్రములను చింపివేయవలెను; వాడు తల**
**విరియబోసికొనవలెను; వాడు తన పైపెదవిని కప్పుకొని అపవిత్రుడను అపవిత్రుడను**
**అని బిగ్గరగా పలుకవలెను. [46]ఆ పొడ వానికి కలిగిన దినములన్నియు వాడు అపవిత్రుడై**
**యుండును; వాడు అపవిత్రుడు గనుక ప్రత్యేకముగానే నివసింపవలెను; వాని నివాసము**
**పాళెమునకు వెలుపల ఉండవలెను.**

కుష్ఠువ్యాధి కలిగిన వారికి ఇవ్వబడిన హెచ్చరికలు "కుష్ఠువ్యాధి గలవాడికి" ఏమి జరగాలి అను విషయమును గూర్చి వివరించుటతో ముగియబడుతుంది.

**వచనములు 45, 46.** వివిధ సందర్భములలో, కుష్ఠువ్యాధిని గూర్చి చర్చించబడినదేమనగా, ప్రజలు కుష్ఠువ్యాధిగా వర్గీకరించి వారిని "అపవిత్రులనుగా" ప్రకటించెను; కానీ ఇప్పటి వరకు, కుష్ఠువ్యాధి వ్యక్తిని ఏమి చేయాలో వాక్యభాగములో

చెప్పబడెను. కుష్ఠువ్యాధి గలిగిన వాడు చేయవలసిన విషయములను వివరిస్తూ ఈ భాగము ముగుస్తుంది. ఆ వ్యక్తి **వస్త్రములను చింపివేయవలెను; వాడు** తన **తల విరియబోసికొనవలెను**[18]**; వాడు తన పైపెదవిని కప్పుకొని అపవిత్రుడను అపవిత్రుడను అని బిగ్గరగా పలుకవలెను.** అతడు **ప్రత్యేకముగానే నివసింపవలెను** (సంఖ్యా. 5:1-4). అతడికి వ్యాధి ఉన్నంత కాలము ఈ పర్యవసానములు కొనసాగుతాయి.

ఇవి తీవ్రమైన పర్యవసానములు! కుష్ఠువ్యాధి భయంకరమైన రోగమని సూచించాడు. వస్త్రములను చింపుకొనడం, చింపిరి జుట్టు, ముఖమును కప్పుకోవడం అనేవి దుఃఖమునకు సూచనలు; గనుక ఆ వ్యక్తి యొక్క పని అతడు సజీవ మరణమును అనుభవించుచున్నాడని తెలియజేస్తుంది. అతడు ప్రత్యేకముగా నివసించాలనిన సత్యము అతని "అపవిత్రతను" నొక్కి చెప్తుంది. సమూహము "పవిత్రము"; దానిలో ప్రత్యక్ష గుడారము ఉంది, అనగా పరిశుద్ధ దేవుని ప్రసన్నత దానిలో ఉన్నది. అపవిత్రుడైన **కుష్ఠువ్యాధి గలిగిన వాడు** దేవుని పరిశుద్ధ ప్రజలను మాలిన్యము చేయును.అందువలన,కుష్ఠువ్యాధి వాడి జీవితము మరణము మరియు మాలిన్యము అని సూచించబడింది.[19]

వాస్తవానికి, కుష్ఠువ్యాధి ఉన్నంత కాలము మాత్రమే కుష్ఠువ్యాధి గలిగినవాడు దాని పర్యవసానములను అనుభవించేవాడు. కుష్ఠువ్యాధి లక్షణములు పోయిన తరువాత శుద్ధీకారణ పునర్నియామకం అందుబాటులో ఉంటాయి, దీనిని గూర్చి తరువాత అధ్యాయము మాట్లాడుతుంది.

## కుష్ఠువ్యాధి అంటిన వస్త్రములు (13:47-59)

**47 మరియు కుష్ఠుపొడ వస్త్రమందు కనబడునప్పుడు అది గొఱ్ఱెవెండ్రుకల బట్టయందేమి నారబట్టయందేమి 48 నారతోనేగాని వెండ్రుకలతోనేగాని నేసిన పడుగునందేమి పేకయందేమి తోలునందేమి తోలుతో చేయబడు ఏ యొక వస్తువునందేమి పుట్టి 49 ఆ పొడ ఆ బట్టయందేమి ఆ తోలునందేమి ఆ పేకయందేమి తోలుతో చేయబడిన వస్తువునందేమి పచ్చదాళు గానేగాని యెఱ్ఱదాళుగానేగాని కనబడినయెడల, అది కుష్ఠుపొడ; యాజకునికి దాని కను పరచవలెను. 50 యాజకుడు ఆ పొడను చూచి పొడగల వాటిని ఏడు దినములు ప్రత్యేకముగా ఉంచవలెను. 51 ఏడవనాడు అతడు ఆ పొడను చూడవలెను. అప్పుడు ఆ వస్త్రమందు, అనగా పడుగునందేగాని పేకయందేగాని తోలునందేగాని తోలుతో చేసిన వస్తువునందేగాని ఆ పొడ వ్యాపించినయెడల అది కొరుకుడు కుష్ఠము; అది అపవిత్రము. 52 కావున అతడు ఆ పొడ దేనిలో ఉన్నదో ఆ వస్త్రమును నారతోనేమి వెండ్రుకలతోనేమి చేసిన పడు గును పేకను తోలుతో చేసిన ప్రతి వస్తువును అగ్నితో కాల్చివేయవలెను; అది కొరుకుడు కుష్ఠము; అగ్నితో దాని కాల్చివేయవలెను. 53 అయితే యాజకుడు చూచి నప్పుడు ఆ పొడ ఆ వస్త్రమందు, అనగా పడుగునందేమి పేకయందేమి తోలుతో చేసిన మరి దేనియందేమి వ్యాపింపక పోయినయెడల 54 యాజకుడు ఆ పొడగలదానిని ఉదుక నాజ్ఞాపించి మరి ఏడు దినములు దానిని విడిగా ఉంచవలెను. 55 ఆ పొడగల దానిని ఉదికిన తరువాత యాజకుడు దానిని చూడవలెను. ఆ పొడ మారకపోయినను వ్యాపిం**

**పక పోయినను అది అపవిత్రము. అగ్నితో దానిని కాల్చి వేయవలెను. అది లోపైపునగాని పైపైపునగాని పుట్టినను కొరుకుడు కుష్ఠముగా ఉండును. [56]యాజకుడు దానిని చూచినప్పుడు వస్త్రము ఉదికిన తరువాత ఆ పొడ వాడి యుండినయెడల, అది ఆ వస్త్రములో ఉండినను తోలులో ఉండినను పడుగులో ఉండినను పేకలో ఉండినను యాజకుడు వాటిని చింపివేయవలెను. [57]అటుతరువాత అది ఆ వస్త్రమందేగాని పడుగునందేగాని పేకయందేగాని తోలుతో చేసిన దేనియందేగాని కనబడినయెడల అది కొరు కుడు కుష్ఠము. ఆ పొడ దేనిలో నున్నదో దానిని అగ్నితో కాల్చివేయవలెను. [58]ఏ వస్త్రమునేగాని పడు గునేగాని పేకనేగాని తోలుతో చేసిన దేనినేగాని ఉది కినతరువాత ఆ పొడ వదిలిన యెడల, రెండవమారు దానిని ఉదుకవలెను; అప్పుడు అది పవిత్రమగును. [59]బొచ్చు బట్ట యందేగాని నారబట్టయందేగాని పడుగునందేగాని పేక యందేగాని తోలు వస్తువులయందేగాని యుండు కుష్ఠుపొడను గూర్చి అది పవిత్రమని అపవిత్రమని నీవు నిర్ణయింపవలసిన విధి యిదే.**

అధ్యాయములోని దృష్టి మనుషుల నుండి తొలగి వారు ధరించిన వస్త్రములపై ఉన్నది. అనగా, తరువాత భాగము "కుష్ఠుతో" నిండిన వస్త్రముపై శ్రద్ధ వహిస్తుంది.

**వచనములు 47, 48.** ఈ నియమము యొక్క అంశము ఈ వచనములలో పరిచయం చేయబడింది: **కుష్ఠుపొడ గొఱ్ఱెవెండ్రుకల బట్టయందేమి నారబట్టయందేమి కనబడు వస్త్రము.** ఈ పొడ ఏమిటి? స్పష్టముగా, ఈ అధ్యాయములో ఇప్పటివరకు చర్చించబడిన ఏ విధమైన చర్మవ్యాధుల ద్వార పొడ వస్త్రమునకు అంటదు. శరీరములోని "కుష్ఠు" మరియు వస్త్రములోని "కుష్ఠు" ఇంచుమించు ఒకటిగానే ఉంటాయి. వాస్తవానికి, మానవునిలో "కుష్ఠు"కు మరియు వస్త్రములోని "కుష్ఠు"కు మధ్య చాల సారుప్యతలు ఉన్నాయి. W. H. Bellinger, Jr., ఈ విధముగా వ్రాసెను, "మానవులలో ఉన్న లక్షణములే వస్త్రములలో కూడా ఉన్నప్పుడు, పరీక్ష మరియు నిర్బంధముల యొక్క స్పందన కూడా అదే అని సూచించబడుతుంది. ఫలితము శుద్ధీకరణ లేదా నాశనం."[20] సహజముగా, వస్త్రములో ఉన్న కుష్ఠు బూజుగా, నాచుగా మరియు పాచి నట్లుగా ఊహించబడుతుంది.[21] ఈ "కుష్ఠు" ఎలా కనిపిస్తుందనేది వచనము 55లో చెప్పబడింది, అదేదనగా "లోపైపునగాని పైపైపునగాని తినివేసే" "కొరుకుడు కుష్ఠము."

**పడుగుయందేమి పేకనందేమి** అను పదసమూహములోని వైవిధ్యము అధ్యాయములోని ఈ విభాగములో ఉన్ని లేదా నారతో వస్త్రము తయారుచేయబడి తొమ్మిది సార్లు ఉపయోగించబడిన దానికి సంబంధించినది. హెబ్రీ బైబిల్లో ఈ పదాలు ఇక్కడ మాత్రమే కనిపిస్తాయి. "పడుగు" అనగా "మగ్గములోని దారముల సమూహమును బారుగా లాగుట, దాని ద్వార పేక చేయబడుతుంది."[22] పడుగు లేదా పేక ఇక్కడ "ఏ విధమైన" వస్త్రమును సూచించుటకు ఉపయోగించబడెను.[23]

**వచనము 49.** వస్త్రముపై "కుష్ఠు" **పొడ పచ్చదాళు గానేగాని యెఱ్ఱదాళుగానేగాని కనబడుతుందో లేదో** వస్త్రము యజమాని మొదట నిర్ణయించవలెను. ఈ రెండు రంగులలో ఏదైనా రంగుతో కనబడినయెడల అది కుష్ఠుగా పరిగణింపబడి **యాజకునికి దాని కను పరచవలెను.**

**వచనములు 50-52.** యాజకుడు ఆ వస్త్రమును కుష్ఠు పొడ కలిగినదిగా దానిని నిశ్చయిస్తే, అతడు వాటిని ఏడు దినములు ప్రత్యేకముగా ఉంచవలెను (13:50). చివరికి ఆ పొడ వ్యాపించినయెడల, ఆ వస్త్రమును అగ్నితో కాల్చివేయవలెను (13:51, 52).

ఆ రోజుల్లో ప్రజలకు బహుశాఎక్కువ వస్త్రములు ఉండేవి కాదని పాఠకుడు గమనించాలి. ఆ దినములలోని కార్మికులకు ఎక్కువ దుస్తులు ఉండేవి కాదని పాత నిబంధన సూచిస్తున్నట్లు కనిపిస్తుంది (నిర్గమ. 22:26, 27). అందువలన, వస్త్రము నాశనము చేయబడాలంటే, యజమానుడికి అది గొప్ప నష్టమే.

**వచనములు 53-55.** ఏడు దినములు ప్రత్యేకపరచిన తరువాత, **పొడ వస్త్రమందు వ్యాపింపక పోయినయెడల, యాజకుడు** వస్త్రమును ఉదుక నాజ్ఞాపించవలెను. ఆ తదుపరి దానిని మరి **ఏడు దినములు విడిగా ఉంచవలెను** (13:53, 54). తరువాత, దానిని మరల పరీక్షించవలెను. ఆ పొడ మారకుండా ఆలాగుననే ఉండిన యెడల, వ్యాపింపకపోయినయెడల, ఆ వస్త్రమును **అపవిత్రముగా** ప్రకటించి మరియు దానిని కాల్చవలెను (13:55).

**వచనములు 56-58.** ఉదుకబడి ప్రత్యకముగా ఉంచబడిన తరువాత కూడా కుష్ఠు **పొడ యుండినయెడల, యాజకుడు పొడ ఉన్న వస్త్రమును చింపివేయవలెను** (13:56). అది మరల కనిపించినట్లైతే, **అది** కొరుకుడు **కుష్ఠము, వస్త్రమును అగ్నిలో కాల్చివేయవలెను** (13:57). అయితే, **ఉదుకబడి**, ఏడు దినములు విడిగా ఉంచిన తరువాత **పొడ వదిలిన యెడల, రెండవమారు దానిని ఉదుకవలెను** (రెండవ సారి ఏడు దినములు విడిగా ఉంచిన తరువాత). అప్పుడది **పవిత్రముగా** ప్రకటించవలెను (13:58).

**వచనము 59.** లేవీయకాండ నియమాల యొక్క ఈ విభాగము చెప్పబడిన అంశము యొక్క సారంశమును పునరావృతం చేయబడెను: **బొచ్చు బట్ట యందేగాని నారబట్టయందేగాని . . . తోలు వస్తువులయందేగానియుండు కుష్ఠుపొడ.** ఇక్కడ ఇవ్వబడిన నియమముల యొక్క వివరణలు, దుస్తులు **పవిత్రమైనవో** లేదా **అపవిత్రమైనవో** చెప్పడానికి యాజకులకు సహాయపడెను.

## అధ్యాయము 13లో కుష్ఠువ్యాధికి సంబంధించిన ఈ నియమాలకు కారణము

ఈ అధ్యాయములోని ఆచారనాత్మక నియమము యొక్క ప్రభావము నిషేధించబడిన చర్మ వ్యాధులలో ఒకదానిని ఇశ్రాయేలీయుడు కలిగియున్నట్లైతే అతడు అపవిత్రుడు అని నిర్ణయించుట. ఆ వ్యక్తి మరల పవిత్రము చేయబడిన తరువాత, అధ్యాయము 14లో చెప్పబడిన రీతిగా అతడు బలులను అర్పించాలి.

నవీన పాఠకులకు వచ్చు ప్రధానమైన ప్రశ్న ఏమనగా “ఎందుకు?” ఈ అధ్యాయములో చర్చించబడిన ఏ విధమైన రోగములైనా ఒకనిని కుష్ఠువ్యాధినిగా అపవిత్రునిగా పరిగణిస్తుంది, దానికున్న పర్యవసానములతో సహా? దేవుడు అలాటి

నియమాలను ఎందుకు ఇవ్వాలి?

మునుపు కాలములో, ఆ నియమాలు దేవుని ప్రజలు ఆరోగ్యవంతంగా ఉండుటకు అని నమ్మేవారు. అంటువ్యాధులను గుర్తించుట వలన మరియు రోగము కలిగిన వారిని ప్రత్యేకముగా ఉంచుటవలన, ఇశ్రాయేలీయులను బలహీనపరచకుండ ఆ వ్యాధులు వ్యాప్తి చెందకుండా నిరోధించు నియమాలను దేవుడు ఇచ్చాడు.

అయితే, ఇటీవల కొంతమంది ఈ విషమును ప్రశ్నించారు. Roy Gane, ఉదాహరణకు, ఇలా వాదించాడు,

> రోగనిర్ధారణ మరియు ప్రత్యేకముగా ఉంచుట అనేవి ఒకటి లేదా రెండు వైద్య పరిస్థితులకు సంబంధించినవి కాదు, కాని వ్యక్తులను మరియు వస్తువులను ఆచార ప్రకారముగా అపవిత్రముగా ఎంచి వేరుగా ఉంచే బాహ్య ఆకారములను గుర్తించడం.

ఈ వాక్యభాగము యొక్క శ్రద్ధ వైద్యము కాదు కాని మతపరమైన ఆచారము అని ఆయన చెప్పాడు.[24]

లేవీయకాండములోని ఇతర అనేక నియమాలవలె, ఈ నియమాలు ప్రప్రథమంగా మతపరమైన ఆచారములకు సంబంధించినవి. దేవుడు ఆయన పరిశుద్ధ ప్రజలను మరియు పరిశుద్ధ స్థలములను అపవిత్రము కాకుండా ఉంచుటకు "ఎందుకు" అనే ప్రశ్నకు పరిపూర్ణ సమాధానమును ఇవ్వకుండా కొన్ని నియమాలను ఇచ్చెను. ఉదాహరణకు, కొన్ని చర్మవ్యాధులు మాత్రమే అపవిత్రము మిగతావి ఎందుకు కాదు అని కొందరు అడుగవచ్చు (ఉదాహరణకు 13:13 చుడండి). కొన్ని రోగాలు ఒకరిని ఎందుకు అపవిత్రపరుస్తాయి, కాని చెవుడు లేదా గ్రుడ్డి (19:14) లేదా కుంటి[25] ఒకరిని ఎందుకు అపవిత్రపరచవు?

ఒక సమాధానం ఏమనగా ఆచార ప్రకారముగా అపవిత్రము కానివి అపవిత్రము అయిన వాటివలె చెడ్డవిగా ఉండేవి కాదు. బహుశా ఉత్తమమైన సమాధానము ఏమనగా "అపవిత్రము" లేదా "కుష్ఠు" అని ప్రకటించబడిన రోగములు కుష్ఠు కానివాటికంటే మరింత ప్రమాదకరమైనవి లేదా మరింత అంటువ్యాధి గలవి. ఇది సమాధానమైతే, ఒకరు ఈ విధముగా చెప్పి ముగించవచ్చు, దేవుడు మతపరమైన ఆచారము యెడల మాత్రమే శ్రద్ధవహించుట లేదుకాని అతని ప్రజల ఆరోగ్యము యెడల కూడా శ్రద్ధ గలవాడు. అతని ప్రధమ ఉద్దేశం ఏమనగా ఆచారపరమైన శుద్ధీకరణ. అయితే, ఈ నియమముల యొక్క మరొక ప్రభావము ఆరోగ్యవంతమైన పరిశుద్ధ జనాంగము, అధిక అంటువ్యాధుల నుండి రక్షణ.

## అన్వయము

### పాపము "అంటువ్యాధా"? (అధ్యా. 13)

లేవీయకాండము 13లో వివరించబడిన కుష్ఠువ్యాధిగలవాడు అపవిత్రుడు కాని పాపము లేనివాడు కాదు.[26] అయితే, కుష్ఠువ్యాది పాపము గూర్చి చెప్పుటకు మంచిగా ఉపయోగపడుతుంది. కుష్ఠువ్యాధి తాకినదల్లా అంటుకుంటుంది నిదానముగా

చంపుతుంది, అదే విధముగా పాపము అంటుకుంటుంది నిదానముగా దాని చేస్తున్నవారిని నాశనము చేస్తుంది.

పాపమును కుష్ఠువ్యాధితో పోల్చడం వలన ఒక ప్రశ్న ఎగసి పడుతుంది. కుష్ఠువ్యాధి స్పష్టంగా అంటువ్యాధి; లేకపోతే, రోగము ఉన్న వ్యక్తి ప్రత్యేకముగా ఉంచుటకు తీసుకొనిన శ్రద్ధకు అంత విలువ ఉండదు. అప్పుడు మనము అడుగవచ్చు, “పాపము అంటువ్యాదా?” పాపలతో కలిసి ఉన్నప్పుడు పాపము అంటుకొంటుందా? ఈ ప్రశ్నకు సమాధానం ఏమనగా ఖచ్చితమైన “కాదు” మరియు అర్హత కలిగిన “అవును.”

*మొదటి సమాధానము.* ప్రశ్నకు మొదటి సమాధానం ఏమనగా “కాదు” అనగా పాపము యొక్క నేరము ఒక వ్యక్తి నుండి మరొక వ్యక్తిలోకి వెళ్లలేదు. యెహేజ్కేలు 18 పాపము ఆచరణ లేదా అపరాధము తండ్రి నుండి కొడుకుకు వెళ్లదు. కాబట్టి, ఆదాము పాపము మిగతా మానవజాతిలోకి ప్రవేశించలేదు. ఐగుప్తులో యోసేపు వంటి మనుషులు మరియు బబులోనులో దానియేలు వంటివారు పాపుల మధ్యలో నివశించగలిగారు మరియు తమ నీతిని కాపాడుకొని పాప వాతావరణము ఒక వ్యక్తిని పాపిని చేయదు అని స్పష్టం చేయబడింది. ప్రజలు పాపము చేసిరి గనుక పాపులైరి, పాపము చేయువారితో సహవాసము కలిగి ఉన్నందువల కాదు.

ఆ వాస్తవమును యేసు కాలములో ఉన్న యూదులు అర్థం చేసుకోలేక పోయారు. పాపులతో ఉన్నందువలన వారు యేసును కించపరిచారు, అలాటి ప్రజలతో ఉండుటవలన వారు అతనిని పాడు చేసినట్లు మరియు అతడు కూడా పాపియైనట్లు వారు చూచారు. వాస్తవానికి, మనకు తెలుసు, వారిని రక్షించుటకు ఆయన పాపులతో కలసి వారికి స్నేహితుడాయెను.

నేడు కూడా ఇది నిజం. క్రైస్తవులు తాము ఇతరులతో కలిసి యుండుట వలన పాపము “అంటుకొంటున్నదని” ఆలోచించనవసరం లేదు. వాస్తవానికి, క్రైస్తవులు పాపులతో సమయము గడపకపోయిన యెడల, వారిని క్రీస్తు నొద్దకు నడిపించు అవకాశము వారికి ఉండదు.

*రెండవ సమాధానము.* మరొక విధముగా, పాపము అంటుగా పరిగణించవచ్చు. అది ఖచ్చితముగా వ్యాపిస్తుంది. వ్యక్తులు, సమూహములు మరియు సమాజములు చెడు నుండి నాశనము లోకి వెళ్తున్నారు. పాపము గుణించబడుతుంది; కొంతమంది పాపములు ఇతరులు పాపము చేయుటకు వారిని ప్రేరేపిస్తాయి. క్రైస్తవులు ఈ విధమైన ధోరణిపై యుద్ధం చేయాలి - మొదటి పాపము చేయకుండా, మరియు పాపమునకు వ్యతిరేకముగా ప్రసంగించుట మరియు పాపము చేయకూడదని ఇతరులను గద్దించుట.

మరొక తీవ్రమైన సమస్య ఏమనగా మన సన్నిహిత స్నేహితులు మరియు మన సహచరులు మనలను పాపములోకి ప్రేరేపిస్తే అది అంటుగా ఉంది. పౌలు ఆలోచనను ఈ విధముగా వివరించెను: “దుష్ట సాంగత్యము మంచి నడవడిని చెరుపును” (1 కొరింథీ. 15:33). పాపులను క్రీస్తు నొద్దకు నడిపించుటకు మనము తగినంత ప్రయత్నం చేయాలి కాని మన స్నేహితులను పాపములోకి నడిపించు పరిస్థితిలో మనలను మనము ఉంచుకొనకూడదు.

*ముగింపు.* కుష్ఠువలె, పాపము కూడా అంటువ్యాధా? కాదు, పాపులను అంటుకొనుట ద్వార లేదా పాపము అపరాధమును వారసత్వంగా పొందుట వలన ఎవరు

పాపులు కారు. అయితే, పాపములోకి ప్రేరేపించు స్నేహితులను మనము అనుమతిస్తే సమాధానము “అవును.”

శుభవార్త ఏమనగా క్రీస్తు పాపులను రక్షించుటకు వచ్చెను. రక్షణ కొరకు మనము ఆయన వైపు తిరిగితే ఆయన మన పాపములను తీసివేయును.

---

సూచనలు

[1]R. K. Harrison, “Leper, Leprosy,” in *The International Standard Bible Encyclopedia*, rev. ed., ed. Geoffrey W. Bromiley (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1986), 3:103-4. [2]Gordon J. Wenham, *The Book of Leviticus*, The New International Commentary on the Old Testament (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1979), 194-95. [3]Harrison, 3:103-4. [4]ఇది క్రీ.పూ. మూడవ శతాబ్దంలో ఐగుప్తులో ముగియబడిన హెబ్రీ బైబిల్ (పాత నిబంధన) యొక్క గ్రీకు అనువాదము. [5]లేవీయకాండము 13:3లో, ఉదాహరణకు, NASBలో “కుష్ఠువ్యాధి” అని ఉంది. ఇతర వెర్షన్లలో “కుష్ఠు తెగులు” (KJV), “కుష్ఠువ్యాధి” (NKJV), మరియు “కుష్ఠు రోగము” (NRSV). కొని వెర్షన్లు “కుష్ఠు” అను పదమును ఉపయోగించవు, కాని “అంటువ్యాధి చర్మవ్యాధి” (NJB), “మాలిన్యము కలిగిన చర్మవ్యాధి” (NIV), మరియు “తీవ్రమైన చర్మవ్యాధి” (NLT). [6]William H. Geren, “Leprosy,” in *Mercer Dictionary of the Bible*, ed. Watson E. Mills (Macon, Ga.: Mercer University Press, 1990), 508. [7]ప్రతి విధమైన చర్మవ్యాధి కుష్ఠుగా పరిగణించబడేది కాదు. లేవీయకాండము 13:13లో వివరించబడిన వ్యక్తికి స్పష్టముగా ఒక రకమైన చర్మవ్యాధి ఉంది కాని కుష్ఠువ్యాధి కాదు. “కుష్ఠు”వ్యాధిగా (*సరఅత్*) పిలువబడాలి అంటే అది తీవ్రమైనదిగా, ప్రాణంతకమైనదిగా లేదా అంటువ్యాధిగా ఉండాలి. [8]Harrison, 3:105. “అని ర్ధిష్ట” క్లినికల్ కుష్ఠు వ్యాధి యొక్క లక్షణాలు ఈ విధమైన సత్యము ద్వార వివరించబడవచ్చు, లేవీయకాండము 13 యొక్క ఉద్దేశము కుష్ఠువ్యాధి అంశము పై వైద్య పాఠము పుస్తకములో భాగముగా లేదుగాని ఒక వ్యక్తిలో కుష్ఠువ్యాధిని గుర్తించడానికి యాజకునికి సాధ్యమయ్యేలా చేస్తుంది. ఆ ఉద్దేశము కొరకు, కుష్ఠువ్యాధికి సంబంధించిన అన్ని లక్షణములు జాబితాలో వివరించవలసిన అవసరం లేదు. Wenham మరొక ఆలోచనను ఇచ్చెను అదేదనగా “ఆధునికముగా అంగీకరించబడిన వైద్య అభిప్రాయమేమనగా . . . లేవీయకాండము 13లో వివరించిన వ్యాధులలో కుష్ఠు ఒకటి కాదు” (Wenham, 195-96). బైబిల్లో ఉన్న ఇతర వాక్యభాగములు పాత నిబంధనయైన లేదా క్రొత్త నిబంధనయైన, “క్లినికల్ కుష్ఠును” సూచిస్తాయి అని కొంతమంది అనుమానిస్తారు. [9]Roy Gane అదే విధమైన ముగింపుకు వచ్చాడు: “బైబిల్ సంబంధమైన *ṣara‘at* మనము ఇప్పుడు “కుష్ఠుగా” పిలచే అసహ్యమైన వ్యాధి యొక్క పురాతన రూపమును కలిగి ఉండవలసింది. (Roy Gane, *Leviticus, Numbers*, The NIV Application Commentary [Grand Rapids, Mich.: Zondervan, 2004], 235.) [10]Don DeWelt, *Leviticus*, Bible Study Textbook Series (Joplin, Mo.: College Press, 1975), 198.

[11]వచనము 2లో హెబ్రీ పదమైన בָּשָׂר (*బసర్*), “దేహము”గా అ అనువదించబడెను మరియు దానిని అనుసరించునవి అక్షరార్థంగా “శరీరము” అని అర్థమును ఇస్తాయి. [12]హెబ్రీ పదమైన נֶגַע (*నెగ*), “పొడ” అని అనువదించబడెను “మచ్చ” అని కూడా చెప్పవచ్చును. అధ్యాయము 13 మరియు 14లో ఆంగ్ల పదములు తరచు కనిపిస్తాయి. *Nega‘* అక్షరార్థంగా “దెబ్బ” లేదా “గాయము.” [13]వచనము 4లో “కడగా” (סָגַר, *సగర్*) అను పదము మరియు అదే అధ్యాయములో మరొక చోట పదములను అక్షరార్థము “మూసివేయడం.” ఆలోచన ఏమనగా వ్యక్తి మిగతా సమాజము నుండి “వెళ్లిపోవాలి” లేదా “ప్రత్యేకముగా ఉండాలి.” [14]“Chronic” (יָשָׁן, *యషన్*) అనగా “పాత”; అది “పునరావృతమను” ఆలోచనను ఇస్తుంది. [15]Clyde M. Woods and

Justin M. Rogers, *Leviticus-Numbers*, The College Press NIV Commentary (Joplin, Mo.: College Press Publishing Co., 2006), 92. బొల్లి అనగా "చర్మంలోని వర్ణద్రవ్యం యొక్క సాధారణ నష్టం" మరియు లేత చర్మము కంటే ముదురు చర్మమును ఎక్కువ ప్రభావితం చేస్తుంది. (R. K. Harrison, *Leviticus*, The Tyndale Old Testament Commentaries [Downers Grove, Ill.: Inter-Varsity Press, 1980], 142.) [16]అధ్యాయము మొదలగు సహజ హెచ్చరికలు (13:2) మరియు మొదటి చర్చించబడిన ప్రత్యేక సందర్భం (13:9) బహుశా కుష్ఠురోగముతో బాధపడుతున్న "వ్యక్తిని" గూర్చి మాట్లాడుతుంది; తరువాత మాట్లాడబడిన రెండు సందర్భములు బాధించబడిన "దేహమును" గూర్చి వివరిస్తాయి (13:18, 24); తరువాత రెండు సందర్భములు రోగము "స్త్రీని" లేదా "పురుషుని" ప్రభావితం చేస్తాయి అని చెప్పబడింది (13:29, 38); మరియు చివరిది వెంట్రుకలను కోల్పోయిన "పురుషుని" గూర్చి మాట్లాడుతుంది (13:40). [17]ఈ సందర్భంలో, పరిస్థిని కలిగినవాడిని యాజకుని యొద్దకు తీసుకురానవసరం లేదు. పవిత్రముగా నిర్ణయించబడనవసరం లేదు; అతడు పవిత్రుడు. [18]వెంట్రుకలను "కప్పుకోకూడదు" అనగా అతని వెంట్రుకలను "చింపిరిగా" ఉంచుకోవడం అని అర్థం (NEB; REB). [19]Wenham, 200-1. కుష్ఠురోగులు ఇతర ఇశ్రాయేలీయులకు దూరముగ ఉన్నారనుటకు రుజువులు ఉన్నాయి, మిర్యాము సందర్భములో (సంఖ్యాకాండము 12:15), సమరయ యొక్క నలుగురు కుష్ఠురోగులు (2 రాజులు 7:3), మరియు ఉజ్జీయా (2 రాజులు 15:5; 2 దిన. 26:16-21). [20]W. H. Bellinger, Jr., *Leviticus, Numbers*, New International Biblical Commentary (Peabody, Mass.: Hendrickson Publishers, 2001), 84.

[21]Woods and Rogers, 94. [22]Francis Brown, S. R. Driver, and Charles A. Briggs, *A Hebrew and English Lexicon of the Old Testament* (Oxford: Clarendon Press, 1977), 1059-60. "పడుగు" లేదా "పేక"కు బదులుగా NIV "అల్లడం" అని అనువదిస్తుంది. R. Laird Harris ఈ విధముగా చెప్పాడు NIVలో "అల్లడం" అను పదము "anachronism,"గా ఉంది ఎందుకనగా "అల్లిక" అనేది మధ్య కాలము వరకు తాయారు చేయబడలేదు. (R. Laird Harris, "Leviticus," in *The Expositor's Bible Commentary*, vol. 2, *Genesis-Numbers*, ed. Frank E. Gaebelein [Grand Rapids, Mich.: Zondervan Publishing House, 1990], 580.) [23]Harrison ఈ పదములను "ఒక ఉన్ని వస్త్రము యొక్క మొత్తమును సూచిస్తున్న సమగ్ర వ్యక్తీకరణ" అని ఉపయోగించెను. (Harrison, *Leviticus*, 146.) [24]Gane, 235. [25]పాత నిబంధనలో ఒక ఉదాహరణ మెఫీబోషేతు (2 సమూ. 4:4). [26]13:3, 7, 10, 15, 18-20, 24, 29 చూడండి.